నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com | ఎడిటర్ : చింతల రామకృష్ణ | సంపుటి: 4 | సంచిక: 314 | గురువారం, 09 ఏప్రిల్ 2026 | పేజీలు - 8 | వెల : 3/-



వాస్తవ తెలంగాణ
విలేఖరులు కావలెను
call:8499902860




# సీజ్ ఫైర్!

## తాత్కాలిక.. విరామం

> ఇరాన్‌తో కాల్పుల విరమణ ఒప్పందం ఓ గొప్ప పరిణామం. ప్రపంచ శాంతికి గొప్ప రోజు. హర్మూజ్ జల సంధిలో పేరుకుపోయిన ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించడంలో అమెరికా సహాయం చేస్తుంది.
>
> – ట్రూత్ సోషల్‌లో డొనాల్డ్ ట్రంప్ పోస్టు

పాక్ మధ్యవర్తిత్వం

సాగనున్న శాంతి చర్చలు



- పశ్చిమాసియాలో శాంతి వీచికలు
- 14 రోజుల పాటు కాల్పులు విరమణ
- ఇరాన్, అమెరికా అంగీకారం
- ఇస్లామాబాద్‌లో ఈ నెల 10న ఇరు దేశాల ప్రతినిధుల సమావేశం
- అమెరికా తరుపున చర్చల్లో పాల్గొననున్న ఆ దేశ వైస్ ప్రెసిడెంట్ జేడీ వాన్స్
- కాల్పుల విరమణతో 90 డాలర్లకు పడిపోయిన ఆయిల్ ధరలు

8



అగ్రరాజ్యం అమెరికా, ఇరాన్ మధ్య భీకర పోరు ఖాయమని ప్రపంచమంతా బిగబట్టిన ఊపిరితో చూస్తున్న వేళ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనూహ్య నిర్ణయం తీసుకున్నారు. ఇరాన్‌పై సైనిక దాడికి తాను నిర్దేశించుకున్న గడువుకు సరిగ్గా 90 నిమిషాల ముందు, ఆ ఆదేశాలను వెనక్కి తీసుకుంటున్నట్లు ప్రకటించి పెను సంక్షోభాన్ని నివారించారు. ఈ కీలక నిర్ణయంతో పశ్చిమాసియాలో కమ్ముకున్న యుద్ధ మేఘాలు ప్రస్తుతానికి వీడిపోవడంతో ప్రపంచ దేశాలు ఊపిరి పీల్చుకున్నాయి. తెరవెనుక పాకిస్థాన్ సాగించిన దౌత్యం ఫలితంగానే ఈ 'ద్వైపాక్షిక కాల్పుల విరమణ' సాధ్యమైందని ట్రంప్ తన సోషల్ మీడియా వేదిక 'ట్రూత్ సోషల్'లో వెల్లడించారు. రెండు వారాల పాటు ఈ విరామం ఉంటుందని, అయితే ఇందుకు ప్రతిగా ప్రపంచ చమురు రవాణాకు జీవనాడి అయిన హర్మూజ్ జలసంధిని ఇరాన్ తక్షణమే తెరవాలని ఆయన షరతు విధించారు. "మా సైనిక లక్ష్యాలు ఇప్పటికే నెరవేరాయి. ఇరాన్‌తో దీర్ఘకాలిక శాంతి కోసం ఇది ఒక ముందడుగు" అని ఆయన పేర్కొన్నారు. కాగా, ఈ కాల్పుల విరమణలో చైనా కూడా పాలుపంచుకుందని, ఇరాన్ పై ఒత్తిడి తెచ్చి చర్చలకు ఒప్పించిదని ట్రంప్ స్వయంగా ప్రకటించారు. వాస్తవ తెలంగాణ :



# కాళేశ్వరం, దేవాదుల మోటార్లను కావాలనే పాడు చేస్తున్నారా?

## ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి హరీష్ రావు లేఖ

2

కాళేశ్వరం, దేవాదుల ప్రాజెక్టుల నిర్వహణలో కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్‌రావు ధ్వజమెత్తారు. భారీ నీటిపారుదల మోటార్లను ఇష్టానుసారంగా ఆన్, ఆఫ్ చేయడంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. ప్రాజెక్టుల్లోని భారీ మోటార్లను నిబంధనలకు విరుద్ధంగా పదే పదే ఆన్, ఆఫ్ చేస్తూ అశాస్త్రీయంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. వాస్తవ తెలంగాణ :

# ప్రశ్నించే గొంతులపై ప్రజాప్రభుత్వం నిర్బంధం

హైదరాబాద్ :**వాస్తవ తెలంగాణ** :బీఆర్ఎస్ఎల్పీ ఉపనేతలు తన్నీరు హరీశ్‌రావు, పి సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మహేష్ రెడ్డి, నరేందర్ రెడ్డి, మెతుకు ఆనంద్, ఇతర నేతల అరెస్టు చేయడాన్ని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీమంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. భూమిని కాపాడుకోవాలని పోరాడు తున్న రైతులకు బాసటగా నిలిచేందుకు వెళ్తున్న బీఆర్ఎస్ నేతలను అక్రమంగా గృహనిర్బంధం చేయడం, అరెస్టు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ పిరికిపంద చర్య అని తెలిపారు. ప్రశ్నించే గొంతులపై ప్రజాప్రభుత్వం నిర్బంధం ప్రయోగిస్తున్నదని విమర్శించారు. పోలీసుల బలంతో గొంతు నొక్కాలని చూడటం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని పేర్కొన్నారు. పరిగి నియోజకవర్గంలోని కాడ్లాపూర్, రాపోలు గ్రామాల్లో ఇండిస్ట్రియల్ పార్క్ పేరుతో రైతుల నుంచి 1,200 ఎకరాల భూమిని బలవంతంగా లాక్కోవడాన్ని ఆయన తీవ్రంగా తప్పు పట్టారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలను గాలికొదిలి పేదల భూములపైన పడిందని తెలిపారు. రైతు భరోసా, రుణమాఫీ, ఆరు గ్యారెంటీలు, 420 హామీలను అమలు చేయకుండా రైతులను ప్రభుత్వం అరిగోస పెడుతున్నదని పేర్కొన్నారు. ఇప్పుడు పరిశ్రమల పేరుతో భూ సేకరణకు దిగడం దుర్మార్గమని తెలిపారు. రెండున్నరేండ్లలో ఒక్క పరిశ్రమను కూడా తీసుకురాని ఈ ప్రభుత్వం, భూములను దోచుకోవడంలో మాత్రం విపరీతమైన ఆసక్తిని చూపిస్తోందని పేర్కొన్నారు. కాంగ్రెస్ నేతలు దొంగల్లా ఊళ్లు పంచుకుంటున్నట్టు భూములను కబ్జా చేస్తున్నారని ఆరోపించారు. అరెస్టులు, జైళ్లు, అక్రమ కేసులు బీఆర్ఎస్ నాయకులకు కొత్త కాదనీ, ఉద్యమ కాలం నుంచే ఇవన్నీ ఎదుర్కొని ప్రజల పక్షాన నిలబడ్డామని స్పష్టం చేశారు. ప్రభుత్వ తాటాకు చప్పుళ్లకు, బెదిరింపులకు ఎవరూ భయపడేది లేదనీ, ప్రజల పక్షాన పోరాటం ఆగదని తెలిపారు. ప్రభుత్వం ఎంత అణచివేతకు పాల్పడినా, బాధితులకు అండగా ఉంటామని పేర్కొ న్నారు. అక్రమంగా నిర్బంధించిన నాయకులను వెంటనే విడుదల చేయాలనీ, భూ సేకరణను తక్షణమే నిలిపేయాలని ఆయన డిమాండ్ చేశారు.



**అరెస్టులు దుర్మార్గం : వేముల ప్రశాంత్‌రెడ్డి**

పరిగి పర్యటనకు వెళ్తున్న బీఆర్ఎస్ నేత హరీశ్‌రావుతోపాటు ఇతర నాయకులను మార్గమధ్యలో పోలీసులు అడ్డుకుని అరెస్ట్ చేయడం దుర్మార్గమని మాజీమంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి తెలిపారు. రేవంత్‌రెడ్డి పాలనలో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతోందని పేర్కొన్నారు.

# రేషన్ కార్డుల అక్రమ తొలగింపుపై బీజేపీ ఆగ్రహం

## తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేసిన బిజెపి నేతలు



**వాస్తవ తెలంగాణ :** నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఏప్రిల్ 8): నాగర్కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలో అర్హులైన నిరుపేదల రేషన్ కార్డులను ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా, నిబంధనలకు విరుద్ధంగా తొలగించడాన్ని నిరసిస్తూ భారతీయ జనతా పార్టీ అచ్చంపేట శాఖ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తహశీల్దార్ కి వినతిపత్రం అందజేశారు.?ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం పేదల పొట్ట కొట్టే విధంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. క్షేత్రస్థాయిలో విచారణ జరపకుండా, కేవలం రాజకీయ కారణాలతో లేదా సాంకేతిక సాకులు చూపి ఏళ్ల తరబడి రేషన్ పొందుతున్న నిరుపేదల కార్డులను రద్దు చేయడం దారుణమన్నారు.ఈ సందర్భంగా వారి డిమాండ్లను వ్యక్తపరిచారు.అక్రమంగా తొలగించిన కార్డుల పునరుద్ధరణ: వెంటనే విచారణ చేపట్టి, తొలగించిన అర్హులైన వారందరికీ రేషన్ కార్డులను తిరిగి పునరుద్ధరించాలని.ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న కొత్త దరఖాస్తుదారులకు వెంటనే రేషన్ కార్డులు మంజూరు చేయాలని.కార్డుల తొలగింపు ప్రక్రియలో పారదర్శకత పాటించాలి మరియు అర్హులకు అన్యాయం జరగకుండా చూడాలని డిమాండ్ చేశారు.



# ఒంటేరు ప్రతాప్ రెడ్డి మాటలు జాగ్రత్త..

**ఊసరవెల్లిలా కండువాలు పూటకో పార్టీ మార్చిన వ్యక్తి ఒంటేరు ప్రతాపరెడ్డిది కదా గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ఎవరి సొత్తు కాదు అది ప్రభుత్వ కార్యాలయం కార్యాలయంలో కచ్చితంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటం బరాబర్ పెట్టాల్సిందే. యనగండ్ల నరేందర్**



**వాస్తవ తెలంగాణ :** ఏప్రిల్ 08 జిన్నారం మున్సిపాలిటీ పటాన్చెరువు ప్రతినిధి మొన్న జరిగిన గజ్వేల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటాన్ని పెట్టిన కార్యక్రమాన్ని రాద్ధాంతం చేస్తూ తన రాజకీయ స్వార్థం కోసం వాడుకుంటున్న ఒంటేరు ప్రతాప్ రెడ్డికి రాబోయే రోజుల్లో గట్టిగా బుద్ధి చెప్తామని హెచ్చరించారు. ఒంటేరుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి స్థాయి కోసం మాట్లాడే నైతిక విలువ స్థాయి లేదని హెచ్చరించారు. గతంలో టిడిపిలో కాంగ్రెస్ లో నీకంటూ ఒక గుర్తింపు తీసుకొచ్చిన నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారని మర్చిపోవోదని తెలిపారు. గతంలో దొరల గడిల పాలనకు అడుగులకు మడుగులు వేసిన వ్యక్తి ఒంటేరు ప్రతాప్ రెడ్డి అని మర్చిపోయారా కేసీఆర్ హరీష్ రావు చేసిన అనేక అక్రమాలను అవినీతికి నువ్వు సపోర్ట్ చేయడం నిజం కాదా. అలాగే మల్లన్న సాగర్ కొండపోచమ్మ ప్రజలకు రైతులకు అన్యాయం జరిగినప్పుడు ఎక్కడికి వెళ్లారని గుర్తు చేశారు. తన స్వార్ధ రాజకీయాల కోసం పూటకో పార్టీ మారుస్తూ పబ్బం గడుపుతున్న వ్యక్తి ప్రతాపరెడ్డిని గుర్తు చేశారు. ఈ ప్రభుత్వంలో ప్రభుత్వ కార్యాలయాల్లో కచ్చితంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటాన్ని పెట్టాల్సిందే పెట్టి తీరుతామని డిమాండ్ చేశారు. గజ్వేల్ శాసనసభ్యులు కెసిఆర్ గారికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న ప్రజల మీద ప్రజల సమస్యల మీద అసెంబ్లీలో చర్చల్లో పాల్గొనాలని గుర్తు చేశారు. ఎన్నికల్లో గెలిచి కేవలం ఫామ్ హౌస్ కే పరిమితమైన కేసీఆర్ గారికి ప్రజలు చెల్లిస్తున్న పన్నులతో దాదాపు రెండున్నర సంవత్సరాలుగా కోట్ల రూపాయలు జీతం తీసుకుంటూ ప్రజా సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలపై మాట్లాడకపోవడం సిగ్గుచేయడానికి గుర్తు చేశారు. ఒంటేరు ప్రతాప్ రెడ్డికి నిజంగా చీము నెత్తురు ఉంటే తమ ఎమ్మెల్యే కేసీఆర్ ని ప్రజా క్షేత్రంలోకి అలాగే అసెంబ్లీలోకి వచ్చి మాట్లాడేలా జ్ఞానోపదయం చేసి అప్పుడు కాంగ్రెస్ పార్టీ కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోసం మాట్లాడాలని అన్నారు. ఒంటరి ప్రతాప్ రెడ్డి మరోసారి ఇలాంటి సంఘటనలు పునారవృతం జరిగితే తీవ్ర పరిణామాలు ఉంటాయని కాంగ్రెస్ పార్టీ నాయకులు యనగండ్ల నరేందర్ హెచ్చరించారు.

# కాళేశ్వరం తీర్పు.. వాయిదా!

## రెండు వారాలు వాయిదావేసిన హైకోర్టు

- జస్టిస్ ఘోష్ కమిషన్ చెల్లుబాటుపై బీఆర్ఎస్ నేతల పిటిషన్
- హైకోర్టులో ముగిసిన వాదనలు
- నేడు తీర్పు ఇవ్వనున్నట్లు తొలుత ప్రకటన
- సాంకేతిక కారణాలతో వాయిదావేసిన ధర్మాసనం



**వాస్తవ తెలంగాణ :** కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై విచారణ జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఏర్పాటును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై తెలంగాణ హైకోర్టు బుధవారం కీలక నిర్ణయం తీసుకుంది. అయితే, ఈ వ్యవహారంపై తీర్పును ధర్మాసనం ఈ నెల 22వ తేదీకి వాయిదా వేసింది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణం, నిర్వహణలో జరిగిన అవకతవకలపై విచారణకు తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను ఏర్పాటు చేస్తూ.. విచారణ కోసం 2024 మార్చి 14వ తేదీన జీవో నంబర్ 6ను జారీ చేసింది. ఈ జీవోను సవాల్ చేస్తూ రాష్ట్రంలోని పలువురు కీలక నేతలు, అధికారులు హైకోర్టును ఆశ్రయించారు. బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీష్‌రావు, ఐఏఎస్ అధికారిణి స్మితా సభర్వాల్, మాజీ ఐఏఎస్ అధికారి ఎస్.కె. జోషి తదితరులు వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు.

### పిటిషనర్ల వాదనలు..

జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ చేపట్టిన విచారణ ప్రక్రియలో నిబంధనల ఉల్లంఘనలు జరిగాయని పిటిషనర్లు పేర్కొన్నారు. తమపై అభియోగాలు మోపే ముందు, తమ వాదనలను కమిషన్ పరిగణనలోకి తీసుకోలేదని ఆరోపించారు. సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధంగా విచారణ సాగుతోందని వారు కోర్టుకు విన్నవించారు. కాగా, ప్రజా ప్రయోజనాల దృష్ట్యా, కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన లోపాలను వెలికితీసేందుకే జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను ఏర్పాటు చేసినట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. కమిషన్ తన నివేదికను అందుబాటులో ఉన్న రికార్డుల ఆధారంగానే సిద్ధం చేసిందని కోర్టుకు తెలిపింది. విచారణలో భాగంగా పిటిషనర్లందరికీ నోటీసులు ఇచ్చి, నిబంధనల ప్రకారమే ముందుకు వెళ్తున్నామని, కాబట్టి ఈ పిటిషన్లను కొట్టివేయాలని ప్రభుత్వం కోరింది.

### హైకోర్టు నిర్ణయం..

చీఫ్ జస్టిస్ నేతృత్వంలోని బెంచ్ ఇరుపక్షాల వాదనలను సుదీర్ఘంగా విన్న తర్వాత, నేడు వెలువరించాల్సిన తీర్పును ఈ నెల 22వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది. ఈ తీర్పు తెలంగాణ రాజకీయాల్లో అత్యంత కీలకం కానుంది. కమిషన్ విచారణ కొనసాగుతుందా లేదా అనే అంశంపై ఈ నెల 22వ తేదీన స్పష్టత రానుంది.





## కుషాయిగూడ డివిజన్ అభివృద్ధికి మరో అడుగు -- రెండు పార్కులకు రూ.23 లక్షల నిధులు మంజూరు





**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్ర మండలం కుషాయిగూడ డివిజన్‌లోని మారుతీ ఎన్‌క్లేవ్ కాలనీలో ఉన్న రెండు పార్కులకు కాంపౌండ్ వాల్ నిర్మాణం కోసం రూ.23 లక్షల నిధులు మంజూరు కావడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో, అభివృద్ధి పనుల పురోగతిని స్వయంగా పరిశీలించేందుకు బొంతు శ్రీదేవి యాదవ్ ఈ రోజు పార్కులను సందర్శించారు.ఈ సందర్భంగా కాలనీలోని రెండు పార్కుల పరిస్థితిని పరిశీలించిన బొంతు శ్రీదేవి యాదవ్, కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు త్వరితగతిన ప్రారంభమై నాణ్యతతో పూర్తయ్యేలా సంబంధిత అధికారులతో చర్చించారు. పార్కులు పిల్లలు, మహిళలు, వృద్ధులు సురక్షితంగా వినియోగించుకునేలా అన్ని వసతులతో అభివృద్ధి చేయాలని సూచించారు.అనంతరం కాలనీ వాసులతో కలిసి కాలనీలో పర్యటించిన బొంతు శ్రీదేవి యాదవ్, స్థానిక ప్రజల సమస్యలు, అభిప్రాయాలు తెలుసుకుని వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కాలనీలో రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, పార్కులు, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని తెలిపారు.ఈ సందర్భంగా శ్రీదేవి మాట్లాడుతూ, "కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రతి కాలనీ అభివృద్ధి పథంలో ముందంజలో ఉండేలా కృషి చేస్తాం. ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి పనులను తీసుకువస్తాం" అని పేర్కొన్నారు. కాలనీ అధ్యక్షుడు సింగి రెడ్డి దేవేందర్ రెడ్డి,కార్యదర్శి మనోహర్ బాబు ,కాలనీ వాసులు కాంగ్రెస్ నాయకులు పోచయ్య గౌడ్,ఏఎంసీ డైరెక్టర్ నాగిళ్ల బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాప్రా మున్సిపల్ లో టౌన్ ప్లానింగ్ సెక్షన్.. అనథరైజ్డ్ నిర్మాణాల పై అర కోర యాక్షన్...


### మామూళ్ల కు అలవాటు పడ్డారా.. ప్రజల్లో అనుమానం మరి ఎందుకు ఈ పక్షపాత వైఖరి



**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్ర మండలం కాప్రా మున్సిపల్ కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ సెక్షన్ లో అవకతవకలకు అంతులేని విధంగా ఆరోపణలు వెల్లువెత్తున్నాయి. ప్రతి సారి పత్రికల్లో, సామాజిక మాధ్యమాల్లో, ప్రత్యక్షంగా ఆరోపణలు వచ్చినా కానీ కప్రా టౌన్ ప్లానింగ్ సెక్షన్ జడత్వం కలిగి నిమ్మకు నిరత్తనట్టుగా వ్యవహరించడం ప్రజల్లో పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రతి అనథరైజ్డ్ కన్స్ట్రక్షన్, కమర్షియల్ శెట్టర్ల మరియు, షెడ్ల నిర్మాణాల ను పరోక్షంగా ప్రోత్సహిస్తున్నారు అంటే, టౌన్ ప్లానింగ్ సెక్షన్ చైన్మెన్ లు, వారి అసిస్టెంట్లు, మాముళ్ళు తీసుకొంటున్నారు అనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. కప్రా టౌన్ ప్లానింగ్ సెక్షన్ కు అనథరైజ్డ్ కన్స్ట్రక్షన్ కమర్షియల్ శెట్టర్ల మరియు షెడ్ల నిర్మాణాల పై కంప్లైంట్ ఇచ్చినప్పటికీ వాటిపై సరైనా సమయం లో చర్యలు తీసుకోకపోవడం తో అట్టి నిర్మాణాలు పూర్తి చేసుకొని కనిపిస్తున్నాయి. కానీ కంప్లైంట్ చేసినా అనథరైజ్డ్ కన్స్ట్రక్షన్ నిర్మాణల పై చర్యలకు పునుకోకుండా ఆలస్యం వహించడం తో ఈ అలసత్వం కచ్చితంగా టౌన్ ప్లానింగ్ సెక్షన్ అధికారుల ప్రోత్సాహం ఉందని ప్రజలు విశ్వసిస్తున్నారు. ప్రభుత్వం రాష్ట్ర ఖజానా కు అనుకూలమైన విధంగా దారులు వెతుకుతుంటే టౌన్ ప్లానింగ్ సెక్షన్ అధికారులు మాత్రం ఖజానాకు గండి కొడుతు అనథరైజ్డ్ కన్స్ట్రక్షన్ నిర్మాణల కు మద్దతు ఇస్తున్నారు. ప్రభుత్వం ప్రజా సంక్షేమ పథకాలను, ప్రజా సంక్షేమ విధానాలను , ప్రభుత్వ పారదర్శకత ను దృష్టిలో ఉంచుకొని పూర్తీగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్మాణాలను ప్రోత్సహించాలని ప్రజలు భావిస్తున్నారు.

## ఉప్పల్‌లో ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ఏర్పాటు దిశగా ముందడుగు





GOVERNMENT OF TELANGANA
REVENUE (LAND ADMINISTRATION.IV) DEPARTMENT

Memo.No.9365/Land Admin.IV/A1/2026 Dated: 28.03.2026.

Sub:- Lands - Medchal Malkajgiri District - Request for allotment of land at Uppal Bhagayath or any other place in Uppal Assembly Constituency for Government Degree College, Uppal - Detailed report called for - Reg.

Ref:- From the Prl. Secretary to Chief Minister, Chief Minister's Office, Note No.30/PSCM/2026, Dt:23.03.2026 along with letter of Sri Bandari Lakshma Reddy, MLA, Uppal Assembly Constituency, Dt:16.03.2026.

*****

A copy of the reference cited, together with its enclosure is sent herewith to the District Collector, Medchal Malkajgiri and he is requested to examine and furnish a detailed report in the matter as per G.O.Ms.No. 571, Dt: 14.09.2012, through CCLA, TG, Hyderabad to Government, immediately, for taking further action in the matter.

L.L.V.SUBBAMMA
ADDITIONAL SECRETARY TO GOVERNMENT

To
The District Collector, Medchal Malkajgiri.(w.e).
Copy to:
The Chief Commissioner of Land Administration, TG, Hyderabad.
Sri Bandari Lakshma Reddy, MLA, Uppal Assembly Constituency, 1-5-A-13/1, 1ST RADIAL Road, Sainikpuri, Kapra, Secunderbad-500094.
The P.S to Prl. Secretary to Chief Minister.
SC/SF.

//FORWARDED :: BY ORDER//

SECTION OFFICER

**ఉప్పల్ వాస్తవ తెలంగాణ న్యూస్/**మేడ్చల్ జిల్లా ఉప్పల్ నియోజకవర్గం ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ఏర్పాటు కోసం భూమి కేటాయింపు అంశంపై రాష్ట్ర ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది.ఉప్పల్, భాగాయత్ లేదా పరిసర ప్రాంతాల్లో ప్రభుత్వ డిగ్రీ కాలేజీ నిర్మాణానికి భూమి కేటాయించాలని వచ్చిన ప్రతిపాదనపై ముఖ్యమంత్రి కార్యాలయం స్పందించింది. ఈ మేరకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వినతిని పరిగణనలోకి తీసుకొని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసింది.మెడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్‌కు ప్రభుత్వం సూచిస్తూ, కాలేజీ స్థాపనకు అనుకూలమైన భూమి లభ్యత, స్థలం ఎంపిక, మరియు ఇతర సాంకేతిక అంశాలపై సమగ్ర నివేదిక సిద్ధం చేసి తక్షణమే ప్రభుత్వానికి సమర్పించాలని కోరింది.ఈ చర్యతో ఉప్పల్ ప్రాంతంలో ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ఏర్పాటు ప్రక్రియ వేగవంతం కానుంది. విద్యార్థులకు ఉన్నత విద్యా సదుపాయాలు అందుబాటులోకి రావడం ద్వారా ప్రాంతీయ అభివృద్ధికి తోడ్పడనుంది.

## కీసర సర్కిల్ లో ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 కార్యక్రమం లో ఎంఎంసి కమిషనర్ వినయ్ క్రిష్ణ రెడ్డి డీసీ వసంత





**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ మల్కాజ్గిరి మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ వినయ్ క్రిష్ణా రెడ్డి కీసర సర్కిల్ పరిధిలోని యాప్రల్ వార్డు నందు సానిటషన్, టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్, పార్కులు మరియు రెవెన్యూ ఇంటి పన్నుల వసూలు మొదలగు పనుల పర్యవేక్షణ చేయడం జరిగినది.ఇట్టి కార్యక్రమములో డిప్యూటీ కమీషనర్ ఎన్ వసంత, సానిటేషన్ డి ఇ సంతోష్ , ఇంజనీరింగ్ డి ఇ మాధవచారి ,ఏ ఎం సి లు వెంకటేష్ , శ్రవణ్ , గంగన్న, మధుసూదన్ రెడ్డి, నగేష్ బాబు, యుబిడి,యు సి డి డిపార్ట్మెంట్ వారు, ఏసీపీ శ్రీనివాస్ గారు, తప్స్ స్రవంతి , ఎస్ డబ్ల్యూ ఎం , ఇంజనీరింగ్ ఏ ఈ లు మరియు సర్కిల్ సిబ్బంది పాల్గొనడం జరిగినది. కావున సమాచారం నిమిత్తం తమరికి తెలియ చేయడం జరిగింది అని తెలియచేశారు.

## రెస్టారెంట్ ను ప్రారంభించిన టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి



**సంగారెడ్డి,వాస్తవ తెలంగాణ న్యూస్:** సంగారెడ్డి పట్టణం లో కలెక్టరేట్ కార్యాలయం ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన వేద మల్టీ క్యుసిన్ రెస్టారెంట్ ను బుధవారం టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ సంగారెడ్డి పట్టణం రోజురోజుకు విస్తరిస్తోందని, ఐఐటి హైదరబాద్ లాంటి ప్రతిష్టాత్మక సంస్థలతో పాటు హైదరాబాద్ నగరానికి చేరువ లో ఉండటం తో ఎంతో మంది సంగారెడ్డి నుండి నిత్యం రాకపోకలు నిర్వహిస్తున్నారని అన్నారు. ప్రజల అవసరాల కు తగ్గట్టు గా అదే స్థాయిలో హోటళ్ళు, రెస్టారెంట్ లు, వ్యాపార సముదాయాలు ఏర్పడుతున్నాయని అన్నారు. వేద రెస్టారెంట్ ద్వారా ప్రజలకు నాణ్యమైన, ఆరోగ్యకరమైన భోజనం అందించాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ కూన వనితా సంతోష్, నాయకులు కూన సంతోష్, శ్రీశైలం , కౌన్సిలర్లు శైలేష్ రెడ్డి, రమేష్, రవి నాయక్, వంశీ, అశ్విన్ తదితరులు పాల్గొన్నారు.

# కీసర పోలీస్ స్టేషన్ లో ఆస్తి మోసం, నకిలీ రిజిస్ట్రేషన్ మరియు కుట్రకు సంబంధించిన కీలక కేసు నమోదు



**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ (ఏప్రిల్ 08) **కేసు వివరాలు:** ఫిర్యాదుదారు శ్రీమతి గౌటి రాజమ్మ (72 సంవత్సరాలు), పెన్షనర్, బఘ్ అంబర్‌పేట్ నివాసి, 15-04-1991న రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ నెం. 2643/1991 ద్వారా రాంపల్లి గ్రామంలోని దయానంద్ ఆఫీసర్స్ కాలనీ, సర్వే నంబర్లు 262, 263, 264 లో ప్లాట్ నెం. 236 (200 గజాలు)ను కొనుగోలు చేసి స్వాధీనంలో ఉంచుకున్నారు. ఆమె కుమార్తె గడ్డం సుగుణ 1981లో గడ్డం గోపాల్ (A1)తో వివాహం కాగా, 1998లో మరణించింది. 2020 నవంబర్‌లో ఎ1 తన కుమారులు గడ్డం వినయ్ (A2), గడ్డం సాయి కిరణ్ (A3)లతో కలిసి ఫిర్యాదుదారు ఇంటికి వెళ్లి ఆస్తిలో వాటా కోరుతూ గొడవ చేశారు.దర్యాప్తులో

A1 గడ్డం గోపాల్ తనకు హక్కు లేదని తెలిసినా, కుమార్, అప్పటి యస్ఆర్ఓ కీసర, డాక్యుమెంట్ రైటర్‌తో కుమ్మక్కై 2015లో నకిలీ వ్యక్తి సుక్కమ్మను యజమానిగా చూపించి నకిలీ పత్రాలతో సేల్ డీడ్ చేయించుకున్నాడు. రియల్ ఎస్టేట్ బ్రోకర్లు మరియు ఇతరుల సహకారంతో నకిలీ గుర్తింపు పత్రాలు ఉపయోగించారు. 2016లో AGPA ద్వారా మరొకరికి బదిలీ చేసి రూ.6 లక్షలు పొందాడు; 2017లో సేల్ డీడ్, గిఫ్ట్ డీడ్‌ల ద్వారా పలుమార్లు బదిలీలు చేసి, 2020లో GPA, సేల్ డీడ్‌లతో మరొకరికి అమ్మడం జరిగింది.ఫింగర్ ప్రింట్ బ్యూరో, CID హైదరాబాద్ నివేదిక ప్రకారం ఫిర్యాదుదారు వేలిముద్రలు నకిలీ పత్రాలతో సరిపోలలేదు, కానీ A1 వేలిముద్రలు సరిపోయాయి. దర్యాప్తులో లొ భాగంగా తేది: 08-04-2026న A1, A2, A3 మరియు ఎ10 శ్రీనివాస్ రెడ్డిని అరెస్ట్ చేసి విచారించగా నేరం అంగీకరించారు. దర్యాప్తులో A1 నుండిఎ14 వరకు నిందితులు కలిసి కుట్ర పన్ని ఆస్తిని అక్రమంగా బదిలీలు చేసినట్లు వెల్లడైంది. ప్రస్తుతం కేసు దర్యాప్తు కొనసాగుతోంది.

**ప్రజలకు కీసర పోలీసుల సూచనలు**

ఆస్తి కొనుగోలు చేయడానికి ముందు సంబంధిత రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు, అసలు యజమాని వివరాలు పూర్తిగా ధృవీకరించాలి.

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ సమయంలో వ్యక్తిగతంగా హాజరై, బయోమెట్రిక్ వివరాలు సరైనవో లేదో నిర్ధారిం చుకోవాలి.

తక్కువ ధరలో లేదా అత్యవ సరంగా విక్రయిస్తున్న ఆస్తుల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి.

రియల్ ఎస్టేట్ వ్యాపారులు చెప్పే మాటలను నమ్మకమునకు ముందుగా అధికారిక రికార్డులతో సరిపోల్చాలి.

అనుమానాస్పద ఆస్తి లావాదేవీలు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలి.

ఇతరుల పేరుతో, నకిలీ వ్యకు లతో లేదా తప్పుడు పత్రాలతో రిజిస్ట్రేషన్ చేయించడం శిక్షార్హమైన నేరం అని గుర్తుంచుకోవాలని కీసర ఎస్ హెచ్ ఓ ఆంజనేయులు తెలిపారు.

## కాలుష్యం మాకు.. రోగాలు మాకూ.. అభివృద్ధి మీకా..

**సి ఎస్ ఆర్ నిధుల తరలింపు పైన పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆగ్రహం..**

**స్థానిక పరిశ్రమల జూ= నిధులు స్థానిక అభివృద్ధి పనులకు కేటాయించాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్యకు వినతి..**

**నిధులు కేటాయించని పక్షంలో ప్రజా ఉద్యమం..**





**సంగారెడ్డి,పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:** ఆసియాలోని అతిపెద్ద పారిశ్రామిక వాడగా పేరుందిన పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని పరిశ్రమల సిఎస్ఆర్ నిధులను స్థానిక అభివృద్ధి పనుల కోసం కేటాయించాలని పటాన్చెరు శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి గారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం జిల్లా కలెక్టర్ ప్రావిణ్యకు వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ..పచ్చటి పొలాలు.. మూడు పంటలు పండే భూములు.. స్వచ్ఛమైన గాలి.. అందమైన తమ పల్లెల పరిధిలో అభివృద్ధి కోసం నూతన పరిశ్రమలు ఏర్పాటు అయితే తమ గ్రామాలు అభివృద్ధి చెందడంతో పాటు స్థానికంగా ఉపాధి లభిస్తుందన్న కొంగత్త ఆశలతో పటాన్చెరు నియోజకవర్గ ప్రజలు 70వ దశకంలో పరిశ్రమల ఏర్పాటునకు స్వాగతం పలికారు అన్నారు.పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ఇస్నాపూర్, పాశమైలారం, పటాన్చెరు, జిన్నారం మండల పరిధిలోని గడ్డపోతారం, కాజీపల్లి, కిష్టాయపల్లి, బొల్లారం, గుమ్మడిదల మండల పరిధిలోని బొంతపల్లి, గుమ్మడిదల, అమీన్పూర్ మండల పరిధిలోని సుల్తాన్పూర్, గండి గూడెం, దయరా గ్రామాల పరిధిలో వివిధ రంగాలకు చెందిన పరిశ్రమలు ఏర్పాటయ్యాయి. ప్రధానంగా బల్క్ డ్రగ్స్ పరిశ్రమలతో పాటు కెమికల్స్, మెడిసిన్స్, పెస్టిసైడ్స్ కంపెనీలు ఏర్పాటయ్యాయని తెలిపారు. పటాన్చెరు నియోజకవర్గ కాలుష్య పరిస్థితులపై సుప్రీంకోర్టు సైతం జస్టిస్ మిగతా కమిషన్ ఏర్పాటు చేసి.. ప్రత్యేక నివేదిక తప్పించుకుంది. అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గవర్నర్ రంగరాజన్ సైతం స్వయంగా నియోజకవర్గంలో పర్యటించి కాలుష్య పరిస్థితులను తెలుసుకున్నారని పేర్కొన్నారు.సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు 2016లో చెన్నైలోని జాతీయ హరిత ట్రిబ్యునల్ కాలుష్య నివారణ అంశంపై కీలక ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. కాలుష్యం మూలంగా వ్యాధులకు గురవుతున్న ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు 200 పడకల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి తో పాటు.. ఇస్నాపూర్ పెద్ద చెరువు, గండిగూడెం, ఆసాని కుంట, కిష్టారెడ్డిపేట చెరువుల పరిధిలో సీవరేజ్ ట్రీట్మెంట్ సైతం ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని బల్క్ డ్రగ్స్ పరిశ్రమలు ప్రతి సంవత్సరం తమ లాభాల్లో 0.5 శాతం డబ్బులు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలోని ప్రత్యేక అకౌంట్లో జమ చేసి.. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్వహణకు ఆదేశాలు సైతం జారీ చేసిందన్నారు. 2023 లో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత.. పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని వివిధ పరిశ్రమలు అందిస్తున్న సి.ఎస్.ఆర్ నిధులను స్థానికంగా ఖర్చు చేయకుండా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు తరలిస్తున్నారని వివరించారు. నీళ్లు నిధులు నియామకాలు అన్న అంశంతో ఏర్పాటైన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో.. స్థానిక నిధులు స్థానికంగా ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు . ప్రతి రోజు కాలుష్య జలాలు.. విష వాయువులతో జీవనం కొనసాగిస్తున్న పటాన్చెరు నియోజకవర్గ ప్రజలకు పరిశ్రమలు అందిస్తున్న సి ఎస్ ఆర్ నిధుల ద్వారా వివిధ అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నాము. గత రెండున్నర సంవత్సరాలుగా సి ఎస్ ఆర్ నిధులు లేకపోవడం మూలంగా అభివృద్ధి కుంటూ పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశంపై ప్రభుత్వం వెంటనే స్పందించి పటాన్చెరు నియోజకవర్గం నుండి చెల్లిస్తున్న సి ఎస్ ఆర్ నిధులను స్థానికంగా ఖర్చు పెట్టాలని.. లేని పక్షంలో ప్రజల నిరసనను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మాజీ జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, దశరథ్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## 11న మరిపెడ మండలంలో మొక్కజొన్నల కొనుగోలు కేంద్రం ఏర్పాటు

**కేసముద్రం మార్కెట్ వైస్ చైర్మన్ పెద్దబోయిన ఐలమల్లు యాదవ్**



**వాస్తవ తెలంగాణ :** మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 8 మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం బురహాన్ పురం శివారులో కేసముద్రం వ్యవసాయ మార్కెట్ ఆధ్వర్యంలో మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాన్ని ఈ నెల 11వ తేదీన ప్రారంభించనున్నారు. డోర్నకల్ శాసనసభ్యుడు, రాష్ట్ర ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్ర నాయక్ ఆదేశాల మేరకు మార్కెట్ వైస్ చైర్మన్ పెద్ద పోయిన ఐలమల్లు ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. మార్కెట్ వైస్ చైర్మన్ ఐలమల్లు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర ప్రకారం క్వింటాల్‌కు రూ. 2400 చొప్పున రైతుల నుండి మొక్కజొన్నలను కొనుగోలు చేయనున్నట్లు వెల్లడించారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా నేరుగా కొనుగోలు కేంద్రానికి తమ పంటను తీసుకువచ్చి అమ్ముకోవాలని సూచించారు. మధ్యవర్తుల వల్ల నష్టపోకుండా ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అలాగే కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించి, రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. రైతుల పంటలకు న్యాయమైన ధర లభించేలా అన్ని చర్యలు తీసుకుంటామని అన్నారు.

## సెక్యూరిటీ గార్డులను విధుల్లోకి తీసుకోవాలి




**వాస్తవ తెలంగాణ :** ఏప్రిల్ 08,మందమర్రి టౌన్ తొలగించిన ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులను తిరిగి వీధిలోకి తీసుకోవాలని ఎస్సీ కేఎస్ సిఐటియు ఆధ్వర్యంలో జరుగుతున్న పోరాటం మూడవ రోజుకు చేరుకుందని పోరాటంలో భాగంగా మందమర్రి ఏరియాలోని మార్కెట్ ప్రాంతంలో బిక్షాటన చేస్తూ, కార్మికులు ప్రజలకు తమ గోడును తెలియజేశారు. ప్రజల నుంచి విశేష స్పందన రావడమే కాకుండా పోరాటానికి అండగా నిలబడుతామని బరోసా కూడా ఇవ్వడం జరిగిందని . అనంతరం దూలం శ్రీనివాస్ ఎస్ సి కె ఎస్ సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ.రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చెన్నూరు నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రాంతంలోనే పెద్ద ఎత్తున 220 మంది కార్మికులను టెండర్ పేరుతో తొలగించి రోడ్డున పడేసి, రెండు నెలలు కావస్తున్నా కార్మిక శాఖ మంత్రి ఇప్పటి వరకు స్పందించకపోవడం ఆశ్చర్యానికి గురి చేస్తుంది. అలాగే అధికారులు సైతం వారి నిర్లక్ష్యాన్ని కప్పిపుచ్చాడానికే టెండర్ పేరుతో కాలయాపన చేస్తున్నారు. 12 సం"రాలుగా సింగరేణిలో ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులుగా పనిచేస్తు తమ యవ్వనాన్ని, అనుభవాన్నే కాకుండా వాళ్ల విలువైన భూములను సైతం కొల్పోయిన వారి పట్ల అధికారులు ఇలా వ్యవహరించడం సరైన పద్ధతి కాదని సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం సిఐటియు గా గుర్తు చేస్తున్నాం. ఇప్పటికైనా అధికారులు సానుకూలంగా స్పందించి టెండర్ ప్రక్రియ పూర్తి చేసి, కార్మికులందరినీ ఎలాంటి షరతులు లేకుండా పాత పద్ధతిలోనే పూర్తిస్థాయిలో అందర్నీ తీసుకోవాలని కోరుకుంటున్నాం. లేదంటే ఈ కార్మికుల పోరాటానికి ప్రజల మద్దతును పూర్తిస్థాయిలో కూడగట్టి ఈ పోరాటాన్ని ప్రజా పోరాటంగా ముందుకు తీసుకు రావడానికి కూడా వెనుకడుగు వేయమని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చర్లపల్లి డివిజన్ అభివృద్ధికి -- రూ.40 లక్షలతో సీసీ రోడ్ల మంజూరు చేయించినా బొంతు శ్రీదేవి యాదవ్...



**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్ర మండలం చర్లపల్లి కార్పొరేటర్ రూ.2 కోట్ల ప్రత్యేక అభివృద్ధి బడ్జెట్ కింద చర్లపల్లి డివిజన్‌లోని శ్రీ ఆంజనేయ కాలనీ మరియు ఆఫీసర్స్ కాలనీలలో సీసీ రోడ్ల అభివృద్ధి పనుల కోసం రూ.40 లక్షలు నిధులను బొంతు శ్రీదేవి యాదవ్ మంజూరు చేయించారు. ఈ నిధులతో కాలనీలలో రహదారి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించడంతో పాటు, ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం అందుబాటులోకి రానుంది. ఈ సందర్భంగా కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తూ, తమ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తున్న బొంతు శ్రీదేవి యాదవ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# సిసి రోడ్డు నిర్మాణం లో కమిషన్ల కోసం కక్కృతి పడ్డ కాంగ్రెస్ నాయకులు పోలీస్ స్టేషన్కు చేరిన సిసి రోడ్డు కమిషన్ పంచాయతీ




**వాస్తవ తెలంగాణ :** నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఏప్రిల్ 8): నాగర్ కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండలం బోయపూర్ గ్రామంలో ఏడాది క్రితం 10 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్డు కమిషన్ల పంచాయతీ బుధవారం పోలీస్ స్టేషన్ కు చేరింది 10 లక్షల సీసీ రోడ్డు నిర్మాణానికి బోయాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు కొందరు 70,000 వసూలు చేయగా వాటి పంపకంలో సయోధ్య కుదరకపోవడంతో ఇరువురి మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. ఏకంగా అధికారుల ముందే పంపకాలు జరుపు కోవడం అందులో సయోధ్య కుదరకపోవడంతో ఒకరి మధ్య ఒకరు దాడి చేసుకునే పరిస్థితి నెలకొంది. అనంతరం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసుకోగా చివరికి పెద్ద సారు మందదించినట్లు తెలిసింది. చివరగా ఈ పంచాయతీ పెద్ద సార్ ముందు కు వెళ్లడంతో చర్చంగా మారింది మండలంలోని బోయపూర్ గ్రామంలో ఏడాది క్రితం 10 లక్షల రూపాయల వ్యయంతో సిసి రోడ్డు మంజూరు కాగా గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు రోడ్డు వేయడానికి కాంట్రాక్టర్ వద్ద 70,000 కమిషన్ ఒప్పందం చేసుకున్నారు తర్వాత 8.5 లక్షల బిల్లు ఈ వారమే కాంట్రాక్టర్ ఖాతాలో పడింది గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు కాంట్రాక్టర్ వద్ద నుండి 70,000 వసూలు చేశారు కమిషన్ లో 50,000 అధికారి సాక్షిగానే వదిలేయండి ఆ తర్వాతనే చెక్కు డిపాజిట్ ఐ కాంట్రాక్టర్ చేతికి డబ్బులు వచ్చాయి. మొత్తం 70 వేల కమిషన్ లో 60000 యూపీ ద్వారా పేమెంట్ కాగా మిగిలిన 10,000 నగదు రూపంలో బదిలీ చేసుకున్నారు. ఈ పంపకాల పూర్తికాగా మంగళవారం సాయంత్రం బోయాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు పరస్పరదారులు చేసుకున్నారు. ఈ దాడిలో గాయపడిన సైజులోనే కార్యకర్త పోలీసులను ఆశ్రయించినట్లు తెలిసింది. ఈ విషయంలో బిజినపల్లి ఎస్ఐ శ్రీనివాసులను వివరణ కోరగా బోయాపూర్ గ్రామానికి చెందిన సైదులు అనే వ్యక్తి నుండి ఫిర్యాదు అందిందని విచారణ జరుగుతున్నట్లు తెలిపారు.

# చలివేంద్రాన్ని ప్రారంభించిన మాద్రి పృథ్వీరాజ్



**వాస్తవ తెలంగాణ :** ఏప్రిల్ 08 పటాన్ చెరువు ప్రతినిధి సంగారెడ్డి జిల్లా పటాన్చెరు పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఆవరణలో ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా ఎండిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయబడింది. ఆసుపత్రికి వచ్చే రోగులు, వారి బంధువులు ప్రజలు ఎండ తీవ్రతలో ఇబ్బంది పడకుండా ఉండేందుకు ఈ సేవా కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి ఆర్ఎంఓ హైమావతి ఆసుపత్రి సిబ్బంది ఎండిఆర్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# సీపీఐ పార్టీకి చేయూతనివ్వండి సిపిఐ పార్టీ మండల కార్యదర్శి వేనేపల్లి రవీందర్




**వాస్తవ తెలంగాణ :** నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఏప్రిల్ 8): సిపిఐ పార్టీ 100 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంలో ఇంటింటికి సిపిఐ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సిపిఐ పార్టీ మండల కార్యదర్శి వేనేపల్లి రవీందర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమాజం చేశారు. అని చెప్తున్నారు కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరు సిపిఐ పార్టీకి భారీ మొత్తంలో విరాళాలు ఇచ్చి చేయూత ఇవ్వాలని ఆయన కోరారు. బుధవారం తెలకపల్లి మండల పరిధిలోని గట్టు రాయిపాట్ల గ్రామంలో ఇంటింటికి సిపిఐ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీలను సక్రమంగా అమలు చేయడం లేదని ఆరోపించారు. పేద ప్రజల పక్షాన సిపిఐ పార్టీ ఎన్నో అలిపెరగని పోరాటాలు చేసిందని గుర్తు చేశారు. దున్నేవాడికి భూమి కావాలని, వెట్టిచాకుల నిర్మూలన కోసం పార్టీ ఆధ్వర్యంలో ఎన్నో పోరాటాలు చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కులాల మధ్య మతాల మధ్య వైరుధ్యాలను పెంచి పోషిస్తున్నారని ఆరోపించారు. ప్రజలు భవిష్యత్తులో ఆ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాల్సిన ఆవశ్యకత ముందుందని గుర్తు చేశారు. తెలంగాణలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా కేరళ రాష్ట్రంలో ప్రగల్బాలు పలుకుతున్నారని విమర్శించారు. ప్రస్తుతం రైతులు సాగు చేసుకున్న యాసంగి పంటలు చేతికొచ్చే వరకు కే ఎల్ ఐ కాల్వల ద్వారా నీళు ఇవ్వాలని లేని పక్షంలో పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు పిలుపుని ఇవ్వాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ సిపిఐ పార్టీకి విరాళాలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో

ఆ పార్టీ గట్టు రాయిపాట్ల శాఖ కార్యదర్శి గొడుగు విష్ణు, నాయకులు మండల కార్యవర్గ సభ్యులు రాములు, గట్టు రాయపట్ల శాఖ సభ్యులు కనుక ఉషన్న,ఆలేటి మశన్న, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన






**వాస్తవ తెలంగాణ :** జగిత్యాల ప్రతినిధి, ఏప్రిల్ 08 : మాజీ ఎంపీటీసీ కాశిరెడ్డి మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో మా ఐ కేర్ అండ్ ఆప్టికల్, లయన్స్ క్లబ్ ఆఫ్ బిపిఎల్ విజన్ కేర్ నిర్వహణలో బుధవారం కోరుట్ల మున్సిపల్ పరిధిలోని యోకిన్పూర్ గ్రామంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. సుమారు 150 మంది పాల్గొని శిబిరంలో పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు.అందులో 33 మందిని కంటి ఆపరేషన్ నిమిత్తం కరీంనగర్ చల్మెడ ఆనందరావు హాస్పిటల్ కు పంపించడం జరిగింది.ఈ సందర్భంగా కాశిరెడ్డి మోహన్ రెడ్డి మాట్లాడుతూ..ఈ శిబిరంలో సేవలందించిన ఆర్ఎంపీ డాక్టర్లకు, మా ఐ కేర్ అండ్ ఆప్టికల్, లయన్స్ క్లబ్ ఆఫ్ బిపిఎల్ విజన్ కేర్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# సర్పరాజ్ పూర్ గ్రామానికి స్టీల్ ప్లేట్లను అందజేసిన డాక్టర్ అమరేశ్వర్




**వాస్తవ తెలంగాణ :** జగిత్యాల ప్రతినిధి, ఏప్రిల్ 08 : సంపూర్ణ ప్లాస్టిక్ నిషేధంలో భాగంగా కోరుట్ల మండలం సర్పరాజ్ పూర్ గ్రామానికి మెట్పల్లి పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు, మీనాక్షి హాస్పిటల్ అధినేత డాక్టర్ పట్నాల అమరేశ్వర్ బుధవారం 300 స్టీల్ ప్లేట్లను డొనేట్ చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కు నత్తి రాజ్ కుమార్ మాట్లాడుతూ..గ్రామ ప్రజల తరపున డాక్టర్ పట్నాల అమరేశ్వర్ కు ధన్యవాదాలు తెలిపారు. సంపూర్ణ ప్లాస్టిక్ నిషేధంలో భాగంగా పేపర్ ప్లేట్ల వినియోగాన్ని నిషేధించామని తెలిపారు. స్టీల్ ప్లేట్లను గ్రామ ప్రజల అవసరాల నిమిత్తం ఉపయోగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నత్తి రాజ్ కుమార్, ఉప సర్పంచ్ బండారి భూమేష్, వార్డు సభ్యులు మంజుల మల్లేష్, విడిసి సభ్యులు గంగమల్లయ్య, లక్ష్మీ నరసయ్య, సంగ చిన్న మల్లయ్య, సురేష్, నాగెల్లి ఆశన్న, బిటుకు లక్పతి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నేటి నుండి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు



**వాస్తవ తెలంగాణ :** జగిత్యాల ప్రతినిధి, ఏప్రిల్ 08 : కోరుట్ల నియోజకవర్గంలోని కోరుట్ల, మెట్ పెల్లి, మల్లాపూర్ మండలాల్లో ఈ నెల 09 నుండి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కానున్నట్లు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు తెలిపారు. ఈ మేరకు బుధవారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తో కలిసి జువ్వాడి కృష్ణారావు మార్క్ ఫెడ్ ఎండికి విజ్ఞప్తి చేయగా, ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు మంజూరుకు సహకరించిన బడుగు, బలహీనవర్గాల నేత, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు కోరుట్ల నియోజకవర్గ రైతుల పక్షాన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు కృతజ్ఞతలు తెలిపారు.

# శిల్పా హిల్స్ సీనియర్ సిటిజన్ ఫోరం ఆధ్వర్యంలో మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమం




**శేరిలింగంపల్లి వాస్తవ తెలంగాణ** :లిశిల్పా హిల్స్ సీనియర్ సిటిజన్ ఫోరం ఆధ్వర్యంలో ఉదయ క్రిసెంట్ గేటెడ్ కమ్యూనిటీ లో నిర్వహించిన మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు. బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్.మీలాంటి మేధావులు, విద్యావంతులు దేశ అభివృద్ధిలో, వికసిత్ భారత్ లక్ష్యం లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చిన...బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు.దేశంలోని బీజేపీ కేంద్ర ప్రభుత్వానికి మీ సంపూర్ణ మద్దతు ఉంది, రాష్ట్రంలో ,మన డివిజన్ లో, మన బూత్ లో కూడా బీజేపీ రావాలి, దాని కోసం మీ సంపూర్ణ మద్దతు ఇవ్వాలి. సమస్యలపై సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తాం... బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్.ఎన్నికల సమయంలోనే రాజకీయాలు చెయ్యాలి తప్ప అభివృద్ధిలో అందరూ కలిసి ముందుకు రావాలని పిలుపునిస్తూ మాదా పూర్ డివిజన్ ఉదయ క్రిసెంట్ గేటెడ్ కమ్యూనిటీ వాసులతో జిల్లా ఉపాధ్యక్షులు రాధాకృష్ణ యాదవ్, సీనియర్ సిటిజన్ ఫోరం కన్వీనర్ రమేష్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు . శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇన్చార్జ్ రవికుమార్ యాదవ్ , ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీలాంటి చదువుకున్న ప్రతి ఒక్కరూ దేశ అభివృద్ధి కి ,సమాజంలో మార్పు కొరకు మీ సహకారం ఉండాలని, 12 ఏళ్ల క్రితం దేశం ఆర్థికంగా 12 వ స్థానంలో ఉండే ఇప్పుడు 4 వ స్థానంలో ఉన్నామని, 2014 లో మన ఎకనమి ?106.57 లక్షల కోట్లు ఉండగా ఇప్పుడు 2025 నాటికి ?331.03 లక్షల కోట్లనీ, ఎంత గొప్పగా దేశం అభివృధి చెందిందో ప్రతి ఒక్కరూ ఆలోచించి, మీ లాంటి వారు అందరికీ తెలియచేయాలని కోరారు, మోదీ దేశాన్ని చాలా శక్తి వంతమైన దేశం గా మార్చారు, మన సిద్ధాంతం ఎప్పుడూ సబ్కా సాథ్, సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్ అని, ప్రతి వర్గానికీ అభివృద్ధి, ప్రతి కుటుంబానికి భద్రత, ప్రతి యువకునికి అవకాశాలు అందించాలన్నదే మా లక్ష్యమని, డిజిటల్ ఇండియా, స్టార్ట్-అప్ ఇండియా, స్టాండ్ అప్ ఇండియా, మేకిన్ ఇండియా, వికసిత్ భారత్ లక్ష్యం గాస్వదేశీ వస్తువులను తయారీ, నగరాల్లో మంచి త్రాగు నీరు అందించడానికి అమృత 2.0, పరిసరాల శుభ్రతకు స్వచ్ఛ భారత్ ఇలా అనేక కార్యక్రమాల ద్వారా దేశ అభివృద్ధికి కృషి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందని, ఈ స్కీమ్స్ ను అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు , మీ లాంటి చదువుకున్న వారు వినియోగించుకుంటే దేశం చాలా వేగంగా 1 స్థానానికి వస్తుందని తెలిపారు, కమ్యూనిటీ వాసులు మెరుగైన రహదారులు, ట్రాఫిక్ సమస్య, సీనియర్ సిటిజన్ బిల్డింగ్ నిర్మాణం,మౌలిక వసతుల కల్పన ఇలా పలు సమస్యలు దృష్టికి తీసుకురాగా ఇవన్నీ ప్రభుత్వంతో మరియు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు, అలాగే మీ అందరి సహకారాలు, సూచనలు, ఆశీర్వాదాలు ఉంటే మరింత అభివృద్ధి చేసుకునే అవకాశం ఉందని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు నవీన్, సభ్యులు రమణ రావు, ఉదయ్, వంశీ,తరుణ్, చంద్ర శేఖర్, కృష్ణయ్య,సూర్య తేజ,పూర్ణ చంద్ర రావు, శ్రీనివాస్ ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అజిత్, ప్రొఫెషనల్ ఫోరం కన్వీనర్ బాల్దా అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి మహిపాల్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి, జితేందర్, ప్రధాన కార్యదర్శి శివ యాదవ్, నాయకులు శ్రీశైలం కురుమ, పవన్, రాజేశ్వర్ రెడ్డి, మహేందర్, బాలు నాయక్, యాదయ్య, ఆనంద్, కుర్మయ్య, వంశీ తదితరులు పాల్గొన్నారు.




# గణితశాస్త్రంలో పప్పుల అశోక్ కు పీహెచ్.డీ



**పటాన్ చెరు వాస్తవ తెలంగాణ** :హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, గణిత, గణాంక శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి పప్పుల అశోక్ డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'హైబ్రిడ్ డీప్ లెర్నింగ్ నమూనాలను ఉపయోగించి క్రిప్టోకరెన్సీ ధర అంచనా: ఒక సమగ్ర తులనాత్మక కాల శ్రేణి విశ్లేషణ' చేసి, ఆయన సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ గణాంక శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ డి. మల్లికార్జునరెడ్డి బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ డాక్టరల్ పరిశోధన, బిట్ కాయిన్ (బీటీసీ), ఎథేరియం (ఈటీహెచ్), బైనాన్స్ కాయిన్ (బీఎన్ బీ) వంటి అత్యంత అస్థిరమైన డిజిటల్ ఆస్తులను అంచనా వేయడానికి అధునాతన పద్ధతులను అన్వేషించినట్టు తెలియజేశారు. ఈ అధ్యయనం సాంప్రదాయ గణాంక నమూనాలు, మెషిన్ లెర్నింగ్ టెక్నిక్ లు, డీప్ లెర్నింగ్ ఆర్కిటెక్చర్లను మూల్యాంకనం చేస్తుందని, అంచనా ఖచ్చితత్వాన్ని మెరుగుపరచడానికి హైబ్రిడ్ మోటల్స్ ను పరిచయం చేస్తుందని వెల్లడించారు. ఈ పరిశోధన ఫలితాల ప్రకారం, హైబ్రిడ్ డీప్ లెర్నింగ్ మోడల్స్- ముఖ్యంగా BiLSTM-GRU ఫ్రేమ్ వర్క్-ప్రధాన పనితీరు కొలమానాలన్నింటిలో సాంప్రదాయ, స్టాండ్ అలోన్ మోడల్స్ ను గణనీయంగా అధిగమించి, క్రిప్టోకరెన్సీ ధర అంచనాలో మెరుగైన ఖచ్చితత్వం, పటిష్టతను అందిస్తున్నాయని స్పష్టమవుతోందన్నారు. ఈ పరిశోధన, ఆర్థిక అంచనాలలో హైబ్రిడ్ ఏఐ నమూనాల పెరుగుతున్న సామర్థ్యాన్ని ప్రముఖంగా ప్రస్తావిస్తూ, పెట్టుబడిదారులకు, విశ్లేషకులకు, విస్తృత ఫిన్ టెక్ పర్యావరణ వ్యవస్థకు విలువైన అంతర్దృష్టులను అందిస్తుందని తెలిపారు. డాక్టర్ అశోక్ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, గణిత, గణాంక శాస్త్ర విభాగాధిపతి డాక్టర జాదవ్ గణేష్, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# చలివేంద్రాన్ని ప్రారంభించిన పటాన్ చెరు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్




**పటాన్ చెరు వాస్తవ తెలంగాణ** :పటాన్ చెరు లోని యువజన వికాస సమితి వారి ఆధ్వర్యంలో పటాన్ చెరు డివిజన్ పరిధిలోని పోలీస్ స్టేషన్ పక్కన, జాతీయ రహదారి వద్ద ఏర్పాటుచేసిన చలివేంద్రం ప్రారంభం కార్యక్రమంలో పటాన్ చెరు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొని చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మెట్టు కుమార్ యాదవ్ మాట్లాడుతూ ఎండలు మండిపోతున్న తరుణంలో ప్రయాణికులు, పాదచారుల దాహార్తిని తీర్చడానికి యువజన వికాస సమితి వారు చలివేంద్రం ఏర్పాటు చేయడం నిజంగా హర్షించదగ్గ విషయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్ , యువజన వికాస సమితి అధ్యక్షుడు విజయ్ , కోశాధికారి షణ్ముఖ , జనరల్ సెక్రెటరీ విజయ్ గౌడ్ , సెక్రటరీ సత్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ మెంబర్ వీరేష్ , ఉపాధ్యక్షుడు వెంకటేష్ గౌడ్ , ఎగ్జిక్యూటివ్ మెంబర్ శంకర్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ మెంబర్ శ్రావణ్,ప్రభు, విద్యార్థి ఇన్చార్జ్ నవదీప్ , విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# ఐలాపూర్ భూముల్లో హైడ్రాకు అడుగుపెట్టే హక్కు లేదు

## న్యాయవాది ముఖిమ్ ఆధ్వర్యంలో విలేఖరుల సమావేశం

## పాల్గొన్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ



**అమీన్ పూర్ వాస్తవ తెలంగాణ** :బడుగు బలహీనవర్గాల భూములపై కన్నేసిన రేవంత్ సర్కార్ హైడ్రా పేరుతో దోపిడీకి పాల్పడుతుందని న్యాయవాది ముఖిమ్ అన్నారు. హైడ్రాపై ధ్వజమెత్తిన న్యాయవాది ముఖీమ్ మాకు అనుకూలమైన డిక్రీ ఉందని రెవెన్యూ అధికారులు,హైడ్రా అధికారులు ఐలాపూర్ భూములలో ప్రవేశించే హక్కు లేదన్నారు. ఐలాపూర్ భూముల్లో హైడ్రా అధికారులు తమ వాహనాలతో నిత్యం తిరుగుతూ గ్రామస్తులను ఆ భూముల్లో వ్యవసాయం చేసుకుంటున్న రైతులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ముఖీమ్ ఆరోపించారు. కోర్టు పరిధిలో ఉన్న ఐలపూర్ భూములపై డ్రోన్ల ద్వారా నిఘా పెట్టిన అమీన్ పూర్ రెవెన్యూ అధికారుల చర్యలను ఖండిస్తున్నామని తెలిపారు. సంవత్సరం క్రితం ఐలాపూర్ రాజగోపాల్ నగర్ పేరుతో నూతనంగా ఏర్పడిన సొసైటీ హైడ్రా అధికారి రంగనాథ్ తో కలిసి ఐలాపూర్ భూములలో భారీ భూకుంభకోణానికి తెరలేపినట్లు తమకు విశ్వసనీయ సమాచారం ఉందని త్వరలోనే ఆ గుట్టు రట్టు చేస్తామని ముఖీమ్ అన్నారు. ఐలాపూర్ భూముల వ్యవహారంలో రిట్ అప్పీల్ పెండింగ్ ఉందని రిట్ అప్పీల్ ద్వారా హైడ్రా అధికారులు ఐలపూర్ భూముల్లోకి ప్రవేశించకూడదని స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ హైడ్రా అధికారి రంగనాథ్ జోక్యం తగదని హైడ్రా తన నిబంధనలకు లోబడి పనిచేయాలని సూచించారు. గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎవరూ హైడ్రాకు భయపడవద్దని న్యాయస్థానాలు మనకు రక్షణ కవచంలా ఉన్నాయని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఐలాపూర్ భూముల రైతుల పక్షాన గళం వినిపించేందుకు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ ఐలాపూర్ భూముల వ్యవహారంలో హైడ్రా, రెవెన్యూ అధికారులు నిబంధనలకు అనుగుణంగా సంయమనంతో పనిచేసే విధంగా ఆయా శాఖలను కట్టడి చేయాలని గ్రామస్తులను భయభ్రాంతులకు గురి చేయకుండా కేసులు తుది తీర్పు వచ్చేంతవరకు రైతులను ఇబ్బంది పెట్టకుండా వ్యవహరించే విధంగా ఆదేశాలు ఇవ్వాలంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సూచించారు. కోర్టు పరిధిలో లేని వివాదాస్పదం కాని భూముల వ్యవహారంలోకి హైడ్రా, రెవెన్యూ, రాష్ట్ర ప్రభుత్వం కలుగజేసుకోవద్దని ఎమ్మార్పీఎస్ తరఫున విజ్ఞప్తి,సూచన చేశారు. రైతులకు ఉండే చట్టబద్ధమైన హక్కులను హైడ్రా కాలరాయొద్దని ఆ భూములలో వ్యవసాయం, నిర్మాణాలు చేసుకునే హక్కులు వారికి ఉంటాయని ప్రభుత్వాన్ని ఉద్దేశించి రైతుల తరఫున హితవు పలికారు. హైడ్రా పరిధిని ప్రశ్నిస్తూ నిబంధనలకు అనుగుణంగా ఈ సంస్థ పని చేస్తుందా లేదా అనేది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష చేయాలని కోరారు. హైడ్రా తన పరిధి మించి వ్యవహరిస్తుందని ఆరోపణలు వినిపిస్తున్న నేపథ్యంలో దానిని అరికట్టే బాధ్యత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిధిలో ఉన్నదని అన్నారు. హైడ్రా తన పరిధిని విస్మరించి వ్యవహరించదానికి రాష్ట్ర ప్రభుత్వం వెన్నంటి ఉన్నదని వినిపిస్తున్న ఆరోపణలకు అవకాశం ఇవ్వకుండా పారదర్శకతను నిరూపించుకునే అవసరం ఎంతైనా ఉన్నదని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఉద్దేశించి మందకృష్ణ మాదిగ అన్నారు.


ఈ కార్యక్రమంలో ఐలాపూర్ రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.



# గుమ్మడిదల రైతులకు న్యాయం చేయండి..

## భూములు అందించిన ప్రతి రైతుకు వంద గజాలు కేటాయించండి..

## సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్యను కోరిన ఎమ్మెల్యే జిఎంఆర్..



**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్** గుమ్మడిదల మున్సిపల్ కేంద్రంలోని సర్వే నెంబరు 109 లో పరిశ్రమల స్థాపన కోసం భూములు అందించిన ప్రతి రైతుకు 100 గజాల ఇళ్ల స్థలం కేటాయించాలని కోరుతూ పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి నేతృత్వంలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్యను కోరారు. ఈ మేరకు బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్ తో కలిసి కలెక్టర్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. గుమ్మడిదల మున్సిపల్ కేంద్రంలోని సర్వే నెంబర్ 109లో గల సుమారు 160 ఎకరాల భూమిని పారిశ్రామిక మౌలిక సదుపాయాల కోసం సేకరించిన సమయంలో రైతులకు నష్టపరిహారంతో పాటు ప్రతి ఒక్కరికి వంద గజాల నివాస స్థలం ఇస్తామని అప్పటి కలెక్టర్ వల్లూరు క్రాంతి సమక్షంలో హామీ ఇచ్చినట్లు తెలిపారు. హామీ ఇచ్చి సంవత్సరం గడుస్తున్న నేటి వరకు ప్లాట్ల కేటాయింపు జరగలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్లాట్ల కోసం ఐదు ఎకరాల స్థలాన్ని గుర్తించిన విషయాన్ని రైతులు తమ దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు. అయితే ఆ స్థలాన్ని కూడా పరిశ్రమలకు కేటాయించే ప్రయత్నాలు జరుగుతున్నాయని, అలాంటి చర్యలు తీసుకుంటే తీవ్రంగా పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి ప్లాట్ల కేటాయింపును త్వరితగతిన చేయాలని కోరారు. ఈ సమస్యపై అధికారులతో చర్చించి ప్రతి బాధితుడికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు యాదగిరి, వెంకట్రంరెడ్డి, హుస్సేన్ బాధిత రైతులు తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రాల ఏర్పాటు అభినందనీయం-పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి





**పటాన్‌చెరు వాస్తవ తెలంగాణ :**వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. యువజన వికాస సమితి ఆధ్వర్యంలో పటాన్చెరు పట్టణ పరిధిలోని పోలీస్ స్టేషన్ సమీపంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బుధవారం ఉదయం ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువజన సంఘాలు సమాజంలో ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకంగా నిలవాలని అభిలాషించారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు మాజీ కార్పొరేటర్ మెట్టుబుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, యువజన వికాస సమితి అధ్యక్షుడు విజయ్, ప్రధాన కార్యదర్శి విజయ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ని దర్శించుకున్న ఎమ్మెల్సీ అంజిరెడ్డి



**రామచంద్రపురం వాస్తవ తెలంగాణ :** స్వామి వారి దయ, ఆశీస్సులతో ఎమ్మెల్సీగా గెలిచి ఏడాది పూర్తి అయిన సందర్భంగా ప్రసిద్ధ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి అమ్మ వార్లను కుటుంబ సమేతంగా దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా దేవస్థానం ఈవో , ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. గర్భాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం అర్చకులు ఆశీర్వచనం చేశారు. స్వామివారి దయతో ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలని కోరుకున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ డాక్టర్ సి అంజి రెడ్డి

# సదాశివపేటలో అంబలి కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్



**సదాశివపేట వాస్తవ తెలంగాణ :**సదాశివపేట పట్టణంలో చీల బసవరాజ్ గారి జ్ఞాపకార్థం చీల మల్లన్న ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబలి కేంద్రాన్ని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజానికి సేవ చేయాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఇటువంటి కార్యక్రమాలు అభినందనీయం అని పేర్కొన్నారు.ఎండల తీవ్రత పెరుగుతున్న ఈ సమయంలో ప్రజలకు చల్లని అంబలి అందించడం ద్వారా ఆరోగ్య పరిరక్షణకు తోడ్పడుతుందని తెలిపారు.

# సురక్షిత మాతృత్వంతో ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం సాధ్యం-టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి



**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ :** సురక్షిత మాతృత్వంతోనే ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న హెల్త్ వీక్ కార్యక్రమాల్లో భాగంగా బుధవారం మెడికల్ కళాశాల సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో "సేఫ్ మదర్ డే" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలకు అవసరమైన ఆరోగ్య సేవలపై అవగాహన కల్పించడంతో పాటు ఏఎన్‌సీ చెకప్‌లు మాతృ మరణాల రేటు తగ్గించడం సి-సెక్షన్, హై రిస్క్ గర్భధారణలు, అత్యవసర పరిస్థితులు, పీసీపీఎన్‌డీటీ చట్టం వంటి అంశాలపై డాక్టర్లకు వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య హాజరై జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ, తల్లి--బిడ్డల ఆరోగ్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల వైద్య సదుపాయాలను అందిస్తున్నదన్నారు. గర్భధారణ ప్రారంభం నుంచే క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, రక్తహీనత నివారణకు పోషకాహారం తీసుకోవాలని సూచించారు. పుట్టబోయే శిశువు ఆరోగ్యంగా ఉండేందుకు వైద్యుల సూచనలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. చిన్న వయసులో గర్భధారణ వల్ల అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశమున్నందున మైనర్ బాలికల వివాహాలను అరికట్టడం ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ, సురక్షిత ప్రసవాలు మరియు తల్లి--శిశు ఆరోగ్య పరిరక్షణకు వైద్య సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గర్భధారణ సమయంలో సమయానుకూల వైద్య పరీక్షలు, టీకాలు, పోషకాహారం ద్వారా తల్లి మరియు శిశువు ఆరోగ్యాన్ని కాపాడవచ్చన్నారు. సమగ్ర ప్రణాళికతో పనిచేసి మాతృ మరణాల రేటును (Maternal Mortality) జీరోకు తీసుకురావడానికి కృషి చేయాలని తెలిపారు.కొత్తగా తల్లులైన మహిళలకు అవసరమైన జాగ్రత్తలపై విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఆసుపత్రి స్థాయిలో ఆశా, ఏఎన్‌ఎంల ద్వారా మండల సమాఖ్య మహిళలకు తల్లి--బిడ్డల సురక్షితంపై వర్క్‌షాప్‌లు నిర్వహించి గర్భిణులకు సమగ్ర సమాచారం చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే పీసీపీఎన్‌డీటీ చట్టాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలని పేర్కొన్నారు.

కార్యక్రమంలో మాతా, శిశు ఆరోగ్య పరిరక్షణ, సురక్షిత ప్రసవాల ప్రాముఖ్యతపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సేఫ్ మదర్ హుడ్ పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. వసంత్ రావు, జీజీహెచ్ సూపరింటెండెంట్ డా. మురళీకృష్ణ, డీసీహెచ్‌ఎస్ డా. కవిత, ప్రోగ్రాం అధికారులు డా.నాగనిర్మల, డా . శశాంక్ , డాక్టర్లు, మెడికల్ ఆఫీసర్లు, గర్భిణీలు పాల్గొన్నారు.

# సురక్షిత మాతృత్వంతో ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం సాధ్యం: టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి




**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ :**సురక్షిత మాతృత్వంతోనే ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి అన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న హెల్త్ వీక్ కార్యక్రమాల్లో భాగంగా బుధవారం మెడికల్ కళాశాల సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ''సేఫ్ మదర్ డే'' కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గర్భి ణీలకు అవసరమైన ఆరోగ్య సేవలపై అవగాహన కల్పించడంతో పాటు ఏఎన్‌సీ చెకప్‌లు మాతృ మరణాల రేటు తగ్గించడం సి-సెక్షన్, హై రిస్క్ గర్భధారణలు, అత్యవసర పరిస్థితులు, పీసీపీ ఎన్‌డీటీ చట్టం వంటి అంశాలపై డాక్టర్లకు వర్క్‌షా ప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య హాజరై జ్యోతి ప్రజ్వల నతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ, తల్లి--బిడ్డల ఆరోగ్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల వైద్య సదుపాయాలను అందిస్తున్నదన్నారు. గర్భధారణ ప్రారంభం నుంచే క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, రక్తహీనత నివా రణకు పోష కాహారం తీసు కోవాలని సూచి ంచారు. పుట్ట బోయే శిశువు ఆరోగ్యంగా ఉండేందుకు వై ద్యుల సూ చన లు తప్ప నిసరి గాపాటిం చాలని తెలి పారు. చిన్న వయసులో గర్భధారణ వల్ల అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశమున్నందున మైనర్ బాలికల వివాహాలను అరికట్టడం ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ, సురక్షిత ప్రసవాలు మరియు తల్లి--శిశు ఆరోగ్య పరిరక్షణకు వైద్య సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గర్భధారణ సమయంలో సమయానుకూల వైద్య పరీక్షలు, టీకాలు, పోషకాహారం ద్వారా తల్లి మరియు శిశువు ఆరోగ్యాన్ని కాపాడవచ్చన్నారు. సమగ్ర ప్రణాళికతో పనిచేసి మాతృ మరణాల రేటును (వీఠ్‌వతీఅఖశ్రీ వీశీతీఖశ్రీఱ్‌ఎ) జీరోకు తీసుకురావడానికి కృషి చేయాలని తెలిపారు. కొత్తగా తల్లులైన మహిళలకు అవసరమైన జాగ్రత్తలపై విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఆసుపత్రి స్థాయిలో ఆశా, ఏఎన్‌ఎంల ద్వారా మండల సమాఖ్య మహిళలకు తల్లి--బిడ్డల సురక్షితంపై వర్క్‌షాప్‌లు నిర్వహించి గర్భిణులకు సమగ్ర సమాచారం చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే పీసీపీఎన్‌డీటీ చట్టాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలని పేర్కొన్నారు.కార్యక్రమంలో మాతా, శిశు ఆరోగ్య పరిరక్షణ, సురక్షిత ప్రసవాల ప్రాముఖ్యతపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సేఫ్ మదర్ హుడ్ పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. వసంత్ రావు, జీజీహెచ్ సూపరింటెండెంట్ డా. మురళీకృష్ణ, డీసీహెచ్‌ఎస్ డా. కవిత, ప్రోగ్రాం అధికారులు డా.నాగనిర్మల, డా . శశాంక్ , డాక్టర్లు, మెడికల్ ఆఫీసర్లు, గర్భిణీలు పాల్గొన్నారు.



